క్లుప్తంగా

జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు గురుకుల విద్యార్థి



వైశాలి

మిర్యాలగూడ : ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలో ఈనెల 25 నుంచి 28వరకు నిర్వహించనున్న జాతీయ స్థాయి జూనియర్స్ ఖోఖో పోటీల్లో తెలంగాణ రాష్ట్ర ఖోఖో జట్టు కెప్టెన్‌గా దామరచర్ల మండల కేంద్రంలోని గిరిజన గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్న నూకల మౌనికను ఎంపిక చేసినట్లు తెలంగాణ ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి ఆదివారం తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన వైశాలిని నాయకులు బంటు కిరణ్, చల్లా అంజిరెడ్డి, సైదిరెడ్డి, బాల సత్యనారాయణ, నూకల అంజిలు అభినందించారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



పతకాలతో విద్యార్థులు

డిండి: మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం షాటోఖాన్ కరాటే క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 20వ నేషనల్ కరాటే చాంపియన్ షిప్‌లో డిండి పట్టణానికి చెందిన పలువురు విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటి, గోల్డ్, సిల్వర్ మెడల్స్‌ను సాధించారు. దీంతో వారిని స్థానిక కరాటే మాస్టర్లు గోపి, లక్పతినాయక్ వారిని అభినందించారు. ఈ సందర్భంగా జీకే మాస్టర్ షాటోఖాన్ కరాటే సీనియర్ ఎగ్జామినర్ రవికుమార్, చేతుల మీదుగా కరాటే పోటీల్లో మొదటి విజేతలుగా నలిచిన బల్మూరి అభినయ్, బల్మూరి ఇందు, వైషాలి, ఎం.మధు, ఏ.విశాల్, కే.చరణ్ గోల్డ్ మెడల్స్‌తో పాటు అర్హత సర్టిఫికెట్స్‌ను అందుకున్నట్లు వారు తెలిపారు.

ఉచిత వైద్యశిబిరం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని మల్లాపురంలో నల్లగొండ సూర్య ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాశ్రేయస్సుకే ఉచిత వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వైద్య సేవలు అందించడంపై సేవ చేసుకొనే అదృష్టం కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది, గ్రామస్తులు తదితరులున్నారు.

రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక



అరవింద్‌ను అభినందిస్తున్న పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్

హాలియా : పట్టణంలోని ఆకాంక్ష హైస్కూల్‌కు చెందిన విద్యార్థి అరవింద్ రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపికై నట్లు పాఠశాల కరస్పాండెంట్ మోహన్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రస్థాయి 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 23, 24, 25వ తేదీల్లో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరగబోయే రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి అరవింద్‌ను పాఠశాల ప్రిన్స్‌పాల్ మోదాల రవీందర్, డైరెక్టర్ ఉన్నం శ్రీనుబాబు, వ్యాయామ ఉపాధ్యాయుడు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు అభినందించారు.

బిల్లులు చెల్లించాలని 28,29తేదీల్లో ఆందోళనలు

నల్లగొండ టౌన్: మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ ఈ నెల 28, 29 తేదీల్లో మండల కేంద్రాల్లో ఆందోళనలు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం యూనియన్ (సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి పోలే సత్యనారాయణ తెలిపారు. ఆదివారం స్థానిక దొడ్డి కొమరయ్య భవనంలో నీరుడు రాజ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కార్మికులకు రూ.10వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో వంట షెడ్లు లేని చోట వెంటనే నిర్మించి ఇవ్వాలని కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీని పెంచి ఒక్కో విద్యార్థికి స్లాబ్ రేటు రూ.25 నిర్ణయించి అమలు చేయాలని అన్నారు. సమావేశంలో యూనియన్ ప్రచార కార్యదర్శి కోలేటి ముత్తమ్మ, సరిత, అంజమ్మ, పాల్గొన్నారు.

దుమ్ము కష్టాలు తీరేదెన్నడో..

- నత్తనడకన వంతెన నిర్మాణ పనులు
- వంతెన ముందు భాగం బీటీ వేయకుండా వదిలేసిన కాంట్రాక్టర్
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు



పెద్దవూరలో జాతీయ రహదారిపై వాహనాలు వెళ్తుండడంతో దుమ్ము లేస్తున్న దృశ్యం



రెండు వైపులా రోడ్డు వేసి మధ్యలో అసంపూర్తిగా..

పెద్దవూర: మండల కేంద్రంలోని చిన్నవాగుపై జడ్చర్ల–కోదాడ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా చేపడుతున్న వంతెన నిర్మాణ పనులు మందకోడిగా సాగుతున్నాయి. రెండు వంతెనలలో ఒకటి పూర్తికాగా పక్కనే మరో వంతెన నిర్మాణం చేపడుతున్నారు. దీనికి రెండువైపులా కొంతదూరం కంకరపోసి బీటీ వేయకుండా వదిలేశారు. దీంతో ఈ ప్రదేశంలో వాహనాలు వెళ్లిన ప్పుడు దుమ్ము విపరీతంగా లేస్తోంది. దుమ్ము లేవకుండా సంబంధిత కాంట్రాక్టర్ ట్యాంకర్లతో నిత్యం నీళ్లను పోయించాల్సి ఉండగా అదేమి పట్టడం లేదు. నాగార్జునసాగర్ ప్రపంచ పర్యాటక ప్రదేశం కావడం, మిర్యాలగూడంలో వడ్ల మిల్లులతో పాటు సిమెంట్ ఫ్యాక్టరీలు ఉండటంతో నిత్యం వందల సంఖ్యలో వాహనాలు వెళ్తుంటాయి. వంతెన నిర్మాణం చేపడుతున్న ప్రదేశానికి రెండువైపులా ఇళ్లతో పాటు దుకాణాలు ఉన్నాయి. వాహనాలు వెళ్లే సమయంలో దుమ్ము లేస్తుండటంతో ఇబ్బందులకు గురవుతున్నట్లు, దుకాణాలు, ఇళ్లలో దుమ్ము అంతా పేరుకుపోతుందని, సంబంధిత కాంట్రాక్టర్‌కు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఊపిరి పీల్చుకోవడం కష్టంగా ఉందని, నిత్యం దుమ్మును పీల్చుతుండటంతో శ్వాసకోశ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని వాపోతున్నారు. వాహనాలు వెళ్తున్న సమయంలో దుమ్ము లేస్తుండటంతో ద్విచక్రవాహనదారుల కళ్లలో పడి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వంతెన వరకు బీటీ రోడ్డు వేసి దుమ్ము లేవకుండా చూడాలని వాహనదారులు, మండల ప్రజలు కోరుతున్నారు.

సర్వీస్ రోడ్డూ అంతే..

దీనికితోడు మండల కేంద్రంలోని వై జంక్షన్ వద్ద కోదాడ–జడ్చర్ల జాతీయ రహదారి ప్రమాదకరంగా మారింది. ఏడాదిన్న క్రితం మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. కోదాడ–జడ్చర్ల జాతీయ రహదారి, నాగార్జునసాగర్–హైదరాబాద్ ప్రధాన రహదారులు కొండమల్లేపల్లి నుంచి పెద్దవూర మండల కేంద్రం వరకు ఒకే రహదారిగా ఉంది. వై జంక్షన్ నుంచి ఈ రహదారులు వేరవుతాయి. నూతనంగా ఏర్పాటు చేసిన ఈ జాతీయ రహదారి పనులు మొత్తం పూర్తయ్యాయి. మండల కేంద్రంలో సెంటర్ నుంచి మిర్యాలగూడ రోడ్డులో మొత్తం కిలోమీటర్ మేర రెండు వైపులా సర్వీస్ రోడ్డును వేసి మధ్యలో రోడ్డును అలాగే వదిలివేశారు. మిర్యాలగూడ వైపు నుంచి వచ్చే రోడ్డు రెండు వైపులా సర్వీస్ రోడ్లు వేసి మధ్యలో అలాగే వదిలేశారు. రోడ్డు విశాలంగా ఉండటంతో పాటు కొత్తగా వేయడంతో వాహనాలు అతివేగంగా వస్తుంటాయి. సర్వీస్ రోడ్డు ప్రారంభమయ్యే ప్రదేశంలో వాహనదారులకు దగ్గరకు వచ్చేదాకా మధ్యలో రోడ్డు వేయని విషయం కనిపించడం లేదు. గతేడాది క్రితం రాత్రి సమయంలో ద్విచక్ర వాహన దారుడు నేరుగా వెళ్లి కిందపడి ప్రాణాలు కోల్పోయాడు. చాలా మంది ఇలాగే వెళ్లి ప్రమాదాల బారిన పడి గాయాల పాలైన సంఘటనలు కోకొల్లలు. సర్వీస్ రోడ్డు ప్రారంభమయ్యే ప్రదేశంలో మధ్యలో వేయని రోడ్డు ప్రమాదకరంగా మారింది.

ఇల్లు దుమ్ముతో నిండుతుంది



వంతెన నిర్మాణ పనులు మందకోడిగా సాగుతుండటంతో వచ్చిపోయే వాహనాలతో లేస్తున్న దుమ్ముతో నిత్యం సహజీవనం సాగిస్తున్నాం. దీంతో శ్వాసకోశ వ్యాధులతో బాధపడాల్సి వస్తుంది. రెండు వంతెనలలో ఒకటి పూర్తి అయినా వంతెన వరకు బీటీ రోడ్డు వేయకుండా అలాగే వదిలేసి మరో వంతెన నిర్మాణం చేపడుతున్నారు. దీంతో కంకర రోడ్డుపై వాహనాల రాకపోకలతో దుమ్ము లేస్తుంది. ఎన్నిసార్లు ఇంటిని ఊడ్చినా మరలా దుమ్ముతో నిండిపోతుంది.

– కిలారి మురళీయాదవ్, పెద్దవూర

విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలి



కేజీబీవీలో భోజనాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంఈఓ

త్రిపురారం : హాస్టల్, పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని, నిర్లక్ష్యంగా ఉండే అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని త్రిపురారం ఎంపీడీఓ విజయకుమారి, తహసీల్దార్ గాజుల ప్రమీల, ఎంఈఓ రవినాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని కంపాసాగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని టీఎస్ మోడల్ స్కూల్, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం హాస్టళ్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలు, విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. రికార్డులను పరిశీలించి 100 మంది విద్యార్థులకు 68మంది ఉండడంపై మిగతా విద్యార్థులు ఎందుకు ఉండడంలేదని ఆరా తీశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యార్థుల ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటు తగిన జాగ్రత్తలు పాటించాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులతో ముచ్చటించి ఏమైనా సమస్యలు ఉన్నాయా.. భోజనం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. పాఠశాల అవసరాల నిమిత్తం నిర్మిస్తున్న వాటర్ సంపు పనులు పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పటించాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. నీరు భూమిలోకి ఇంకే విధంగా ఎన్‌ఆర్‌జీఎస్ నిధులతో ఇంకుడు గుంతలు నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సర్వేను 30వతేదీలోగా పూర్తి చేయండి



డేటా ఎంట్రీని పరిశీలిస్తున్న ఆర్డీఓ రమణారెడ్డి



విద్యార్థులతో మాట్లాడుతున్న ఆర్డీఓ

డిండి : రాష్ట్ర ప్రభుత్వాదేశాల మేరకు కొనసాగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఈనెల 30వ తేదీలోగా పూర్తి చేయాలని దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవన్‌లో ఏర్పాటు చేసిన సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ నమోదు తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలో ఇప్పటి వరకు 12,280 కుటుంబాల సర్వే పూర్తయ్యిందని, ఇందుకు సంబంధించి ఆన్‌లైన్‌లో నమోదుకు 20 కంప్యూటర్లు ఏర్పాటు చేసి 30మంది ఆపరేటర్ల ద్వారా డేటా నమోదు కొనసాగుతుందని ఎంపీడీఓ వెంకన్న ఆర్డీవోకు వివరించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల(బాలికలు)ను ఆర్డీఓ తనిఖీ చేశారు. విద్యార్థులకు అందించే భోజనం తయారీకి వాడుతున్న బియ్యం, కూరగాయలను పరిశీలించి సమస్యలను ప్రిన్సిపాల్ శిరీషను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తహసీల్దార్ ఆంజనేయులు, ఆర్‌ఐలు. శ్యామ్ నాయక్, నరసింహ, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మోదీ ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమం



మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నారి ఐలయ్య

హాలియా : మోదీ ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య అన్నారు. ఆదివారం హాలియా పట్టణంలో నిర్వహించిన అనుముల మండల ఎనిమిదో మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 5 కోట్ల 80 లక్షల మంది రేషన్ కలిగిన లబ్ధిదారులలో ఇప్పుడు రెండు కోట్ల రేషన్ కార్డులను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ఇది పచ్చి దుర్మార్గమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే జాతీయ గ్రామీణ ఉపాధిలో 6 కోట్ల మంది ఉపాధి కార్డులు రద్దు చేశారని, ఉపాధి హామీ చట్టం ప్రకారం పని అడిగిన వారందరికీ ఇవ్వాలని చట్టం చెబుతుంటే ఉపాధి నిధులు తగ్గించడం, ఆరు కోట్ల ఉపాధి కార్డులు రద్దు చేసి నిధులు తగ్గించేటటువంటి పని బీజేపీ ప్రభుత్వం చేసుందన్నారు. కత్తి శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కూన్‌రెడ్డి నాగిరెడ్డి, చిన్నపాక లక్ష్మి నారాయణ, జిల్లా కమిటీ సభ్యులు శ్రీను, హాలియా మండల కార్యదర్శి అవుతా సైదయ్య, మండల కార్యదర్శి సత్తయ్య ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరేష్, శంకర్, డివిజన్ కార్యదర్శి రమేష్, నాయకులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

మిర్యాలగూడ : మండలంలోని అవంతీపురం వృద్ధాశ్రమంలో ఆదివారం అన్నదానం చేశారు. కామిశెట్టి సత్యనారాయణ దంపతులు ఆశ్రమంలోని 60 మంది వృద్ధులకు భోజనాలు పెట్టి సంపంక్తి భోజనాలు చేశారు. వృద్ధులకు తమవంతు సహకారం అందిస్తామని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గూడపూరి లక్ష్మణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీష్‌రెడ్డి, వడ్డె రాజు, వెంకటప్పయ్య, తిప్పన మట్టారెడ్డి, నరేందర్, పరంగి సైదులు, రవికుమార్, కోడిరెక్క మల్లయ్య, ఇద్దయ్య, పిచ్చిరెడ్డి, నిర్వాహకులు మోహన్‌రెడ్డి, అనంతరెడ్డి, పాల్గొన్నారు.



వృద్ధాశ్రమంలో మాట్లాడుతున్న సత్యనారాయణ

పర్యావరణ పరిరక్షణకు విత్తనాల సేకరణ



నందిపాడు వద్ద విత్తనాలను సేకరిస్తున్న గాంధీనగర్ యువకులు

మిర్యాలగూడ టౌన్ : పర్యావరణ పరిరక్షణ కోసం పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన యువకులు నడుంబిగించారు. అందులో భాగంగా ఆదివారం అద్దంకి–నార్కట్‌పల్లి బైపాస్ రోడ్డు నందిపాడు వద్ద 70వేలకు పైగా సీతాఫలాల విత్తనాలను సేకరించారు. ఈ సందర్భంగా గాంధీనగర్ యువకులు మాట్లాడుతూ ఇప్పటి వరకు 3లక్షల విత్తనాలను సేకరించగా వీటిలో ఇప్పటికే లక్ష విత్తనాలను వివిధ ప్రాంతాల్లో చల్లినట్లు తెలిపారు. సేకరించిన సీతాఫలంతో పాటు మరో రెండు లక్షల వరకు పొగడ, క్యాసియో ఫిస్టుల, వెలగ,. సుబాబుల్, ఉసిరి, నిమ్మ, గల్మోహర్ విత్తనాలను సేకరించనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం సేకరించిన సీతాఫలం విత్తనాలు గుట్టల్లో చల్లడం వలన కోతుల బెడద మరింత తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్‌కు చెందిన యువకులు అవిరెండ్ల సందీప్‌కుమార్, దైద శ్రీనివాస్, కందికంటి విష్ణు, ఎస్‌కె రూహిద్, ఉబ్బపల్లి పవన్, దైద పవన్, ఉబ్బపల్లి రాజ్‌కుమార్, శ్రీకాంత్, మణి తదితరులున్నారు.

డిసెంబర్ 2నుంచి సీపీఎం జిల్లా మహాసభలు



మహాసభల కరపత్రాలను పంపిణీ చేస్తున్న సీపీఎం నాయకులు

మిర్యాలగూడ అర్బన్: డిసెంబర్ 2, 3, 4 తేదీలలో మిర్యాలగూడలో నిర్వహించనున్న సీపీఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని సీతారాంపురంలో మహాసభల కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ మహాసభలను సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు హాజరవుతారని తెలిపారు. 3,4 తేదీల్లో ప్రతినిధుల సభ బృందావన్ గార్డెన్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మల్లు గౌతంరెడ్డి, నాయకులు బావండ్ల పాండు, రెమడాల పరశురాములు, దైద దేవయ్య, ఏసుబాబు, గుంటోజు విష్ణు, రామారావు, వజీర్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : డిసెంబర్ 2,3,4వ తేదీల్లో మిర్యాలగూడలో నిర్వహించనున్న సీపీఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కంబాలపల్లి ఆనంద్ కోరారు.ఆదివారం మండల కేంద్రంలో జిల్లా మహాసభల సందర్భంగా ఇంటింటికి సీపీఎంలో భాగంగా విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటాలు చేసేది సీపీఎం మాత్రమేనన్నారు. పోరాటాలు చేసేది సీపీఎం అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణయ్య,శంకర్, దేవయ్య,సత్యనారాయణ ఉన్నారు.

అయ్యప్పమాలధారుల ఇరుముడి మహోత్సవం



బట్టుగూడెం నుంచి ఇరుముడితో శబరి వెళ్తున్న అయ్యప్పమాలధారులు

పెద్దవూర : మండలంలోని బట్టుగూడెం గ్రామంలో ఇష్టకామేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో ఆదివారం అయ్యప్ప మాలధారులు ఇరుముడి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 26 మంది అయ్యప్ప మాలధారులకు గోవింద్ గురుస్వామి ఇరుముడులు కట్టారు. అనంతరం ఇరుముడులు సమర్పించటానికి శబరిమలై బయలు దేరివెళ్లారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు కాసర్ల శంకర్, కత్తి ప్రభాకర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, లింగారెడ్డి, శంకర్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, శ్రీరాములు, విష్ణువర్ధన్‌రెడ్డి, రాహుల్ రెడ్డి, మహేందర్‌రెడ్డి, కొండలు, వెంకటేశ్వర్లు, మంద అశోక్, రిషికేష్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, పాల్గొన్నారు.

చెరువుమట్టి తరలింపు అడ్డగింత

నల్లగొండ రూరల్: నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు నిర్మాణానికి వినియోగించేందుకు తరలిస్తున్న చెరువు మట్టిని ఆదివారం నల్లగొండ మండలం అప్పాజిపేట గ్రామస్తులు అడ్డుకుని పోలీసులకు సమాచారం ఇచ్చారు. అప్పాజిపేటలో కాకి చెరువు మట్టిని నేరడ–అప్పాజిపేట మధ్య డబుల్ రోడ్డు నిర్మాణానికి కాంట్రాక్టర్ వినియోగిస్తున్నాడని గ్రామస్తులు ఆరోపించారు. పోలీసులు వెళ్లిపోయిన తర్వాత యథావిధిగా మట్టి తరలింపు టిప్పర్ల ద్వారా నడిచిందని పేర్కొన్నారు. 30–40 ఫీట్ల లోతులో చెరువు మట్టిని తవ్వి రోడ్డు నిర్మాణానికి తరలిస్తున్నారని గ్రామస్తులు పేర్కొంటున్నారు. చెరువు మట్టిని అధిక లోతులో తీస్తే బోర్లు వట్టిపోతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా చెరువు మట్టి రోడ్డు నిర్మాణానికి మళ్లించడంలో అధికార పార్టీ నాయకుల సహకారం ఉందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.


మిర్యాలగూడ నుంచి సోమప్ప ఆలయానికి పాదయాత్ర



పాదయాత్ర చేస్తున్న మాలధారులు

మిర్యాలగూడ టౌన్ : కార్తీక మాసం పర్వదినం సందర్భంగా ఆదివారం మిర్యాలగూడ నుంచి సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం బురుగులగడ్డలోని సోమప్ప ఆలయం వరకు శ్రీదత్తాత్రేయ బృందం ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా గురుస్వాములు మాట్లాడుతూ కార్తీక మాసంలో భాగంగా ప్రతి సంవత్సరం గణేశ్ మార్కెట్‌లో గల విఘ్నేశ్వర ఆలయం నుంచి సోమప్ప దేవాలయం వరకు శివ మాలధారులు, ఆంజనేయ స్వామి భక్తులు కూడా వెళ్లి భక్త బృందం వెళ్లారు. ఈ కార్యక్రమంలో పలువురు గురుస్వాములు తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్‌గా విజయకుమార్



చొక్కారపు విజయకుమార్

హాలియా : పీఆర్‌టీయూ టీఎస్ సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్‌గా సాగర్ నియోజకవర్గానికి చెందిన చొక్కారపు విజయకుమార్ నియమితులైయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లో ఆ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఆర్‌టీయూ టీఎస్ సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్‌గా చొక్కారపు విజయకుమార్‌ను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు శ్రీపాల్‌రెడ్డి, పులగం దామోదర్‌రెడ్డి నియామక పత్రం అందజేశారు. చొక్కారపు విజయకుమార్ పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్‌గా నియమితులైన సందర్భంగా అనుముల మండల పీఆర్‌టీయూ సంఘం నాయకులు కృష్ణమూర్తి, మంచికంటి మధుసూదన్, వెంకటరెడ్డి, రాష్ట్ర, జిల్లా బాధ్యులు శ్రీనివాస్‌రెడ్డి, ప్రకాశ్, సైదులురావు గౌతమ్, నెమలి వెంకట్‌రెడ్డి, వడ్త్యా నోవా, పెనుగొండ సుబ్బారావు, డాక్టర్ ఉమ్మారెడ్డి, అరవింద్ కుమార్, శైలజ, హర్షం వ్యక్తం చేశారు.

వైభవంగా గాయత్రి మహాయజ్ఞం



మిర్యాలగూడ టౌన్ : ఆంజనేయస్వామి కలశాలను ఊరేగిస్తున్న మాలధారులు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని భక్తాంజనేయ స్వామి ఆలయంలో గాయత్రి మహాయజ్ఞ మహోత్సవాన్ని ఆదివారం ఆంజనేయ స్వామి మాలధారులు అంగరంగా వైభవంగా నిర్వహించారు. ముందుగా అంనేయస్వాములు మురళి గురుస్వామి నేతృత్వంతో 12 కలశాలను ఊరేగించారు. అనంతరం ఆంజనేయస్వామికి 12 మెట్ల పూజను నిర్వహించారు. ఈ సందర్భంగా మాలధారులను బీజేపీ పూలమాలలతో స్వాగతం పలికారు. ఆయా కార్యక్రమాల్లో ఆంజనేయస్వామి ప్రధాన గురుస్వామి మురళి, ఆంజనేయస్వామి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీరామ చరణ్ రామచంద్రన్ వేత, గురుస్వాములు దస్రు, చిట్టిబాబునాయక్, గుంజ, ముత్యాలు, ధనావత్ చిన్న, విజయ్, పఠాని కృష్ణ, వర్కాల సురేష్. రంగా, శ్రీను, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు పురుషోత్తంరెడ్డి, పట్టణ అధ్యక్షులు హన్మంతరెడ్డి, వేణు, నాగిరెడ్డి, శేఖర్, శ్రీకాంత్, శివలతో తదితరులున్నారు.

శాంతినగర్‌లో పుష్కర హోమం

పట్టణంలోని ఎన్‌ఎస్‌పీ క్యాంపులో గల శాంతినగర్ శ్రీసీతారామాంజనేయస్వామి ఆలయంలో ఆదివారం పుష్కర మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి. సాయిలు, ఇరువేంటి రవీందర్, ఉప్పల శ్రీనివాస్, ఉమాకర్‌రెడ్డి, మందడి లక్ష్మమ్మ, మాధవరావు, జనార్ధన్, శ్రీనివాసులు, సైదులు, గోవర్ధన్, విష్ణు, సైదాచారిలతో తదితరులున్నారు.



దేవరకొండ : యజ్ఞంలో పాల్గొన్న హనుమాన్ మాలధారులు

దేవరకొండ : పట్టణంలోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం హనుమాన్ మాలధారులు గాయత్రి మహాయజ్ఞం ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని వేకువజాము నుంచే హనుమాన్ మాలధారులు అభయాంజనేయ స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. హనుమాన్ నామస్మరణతో దేవాలయ ప్రాంగణం మార్మోగింది. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గాదె కిషోర్‌శర్మ, శ్రీనివాస్, రమేష్, వెంకటేష్, శేఖర్‌గౌడ్, రాజలింగం, అమరేందర్ రెడ్డి, శంకర్‌నాయక్, పగిళ్ల వనం శ్రీనివాస్, హనుమాన్ మాలదారులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీతో దేశభక్తి పెంపొందుతుంది

రామగిరి(నల్లగొండ) : ఎన్‌సీసీతో దేశభక్తి పెంపొందుతుందని ఎన్జీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ అన్నారు. ఎన్‌సీసీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నల్లగొండ ఎన్జీ కళాశాల ఎన్‌సీసీ కేడెట్లు ఆదివారం పట్టణంలోని హిమాలయ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పట్టణంలోని ప్రధాన కూడళ్లలో నిరాశ్రయులైన పేదలకు భోజనం ప్యాకెటు పంపిణీ చేశారు. ఎన్‌సీసీ ద్వారా సైనిక శిక్షణ, నాయకత్వ లక్షణాలు వృద్ధి చెందుతాయన్నారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ కేడెట్లు పాల్గొన్నారు.



వృద్ధాశ్రమంలో అన్నదానం చేస్తున్న ఎన్‌సీసీ కేడెట్లు

సింహగర్జన సభను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న తాళ్లపల్లి రవి

దేవరకొండ : మాలల సింహగర్జన సభను విజయవంతం చేయాలని మాలమహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని రహదారిలో బంగ్లాలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని జిల్లాల్లో మాలల చైతన్య సదస్సులు నిర్వహిస్తూ డిసెంబర్ 1న హైదరాబాద్‌లోని జింఖానా పరేడ్ గ్రౌండ్‌లో సింహగర్జన సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభకు అధిక సంఖ్యలో మాలలు తరలిరావాలన్నారు. ఈ సమావేశంలో బోయిని చంద్రమౌళి, ఏకుల రాజారావు, ఏకుల సురేష్, నూనె సురేష్, రాజేష్ పాల్గొన్నారు.

మహాకూటమి మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్

త్రిపురారం : తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి నిడమనూరు మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన ఆలంపల్లి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం నిడమనూరు మండల కేంద్రంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు దర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాదిగ సంఘాల మహకూటమి చైర్మన్ క్రాంతి కొర్ పోకల కిరణ్ ఆలంపల్లి శ్రీనివాస్‌కు నియామకపత్రం అందజేశారు. తన నియామకానికి సహకరించిన నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.